
"ఈ రోజు మన ఆఫీసుకు మేనేజరమ్మ దిగుతుందట" అంటూ వార్త మోసుకొచ్చాడు హరి.

"ఈరోజా, రేపన్నారే ఎవరో?" అంటూ అర్ధోక్తిలో ఆగిపోయాడు జనార్ధనం.

"అబ్బాయీ, ఈ రోజు అయినా రేపయినా పెద్ద తేడా ఏం లేదు, ఒక్క ఇరవై నాలుగు గంటలు మాత్రమే. అది అలా వుంచి ఆ అమ్మ రావడంలో గల ఇబ్బందులు ఆలోచించావా?" అంటూ సమావేశపరిచాడు రామారావు నలుగుర్నీ.

"ఇబ్బంది కాదు బ్రదర్ అనర్ధం" అంటూ నిద్రపోయాడు హరి.


"మరే! అనర్ధం కూడా చిన్నమాటేనేమో ఈ ఆఫీసుకు రాబోయే వినాశనం" అంటూ అతితెలివి ఉపయోగించబోయాడు జనార్దనం.



"వినాశకాలే విపరీతబుద్ధిః అని ఉచ్ఛస్థితి అడుక్కుపోయే రోజు మారితే అన్నారా పెద్దలు? మన ఆఫీసుకా వచ్చింది అందుకే మేనేజింగ్ డైర

# ఆఫీసరమ్మ

## జొన్నలగడ్డ లలితాదేవి



క్కర్లకి ఆ వెధవబుద్ధి పుట్టింది" అంటూ తన వంతు అందించాడు రామారావు

"మరే! ఆమాట అక్షరాలా నిజం" అంటూ ఏకగ్రీవంగా ఆమోదించారా మాటని

ఇంతలో అంతవరకూ మేనేజరుగా వున్న శివప్రసాద్ వస్తూ కనిపించాడు

అతని వెనకే ముప్పయి సంవత్సరాల ఆమె వస్తూ కనిపించింది ఆమె తల ఎత్తకుండా శివప్రసాద్ వెనకనే అతని గదిలోకి వెళ్ళిపోయింది

"శివప్రసాదుని వెంటనంటిన ఆ పూబోణి ఎవరై వుండనోవ్?" అన్నాడు హరి స్వగతంగా

"ఎవరో ఉద్యోగార్థిని అయి వుంటుంది ఈ ఆఫీసుకు మేనేజరమ్మ అయితే మన షార్టీ పరిచయం చేసుకుంటా వుంటాడా?"

"మరే! మేనేజరమ్మ అంటే మాట ముప్పయి దాటకు తక్కువగా [illegible] కింది, ఆరంజ్, పచ్చవరం బాపతు చీర పొడుగు అయితే వెల్వెట్ చెప్పులు - పొట్టి అయితే హైహీల్స్ - ముందు జడ [illegible] ముంగి తీర్చుంటే మహా" అంటూ తీర్మానించాడు అలాంటి మాటల్లో అందెవేసిన చెయ్యి అయిన రామారావు

"శభాష్! నీ ఊహ అద్భుతంగా ఉంది" అంటూ భుజంచరిచాడు హరి.

శివప్రసాద్ ఆమెతో పావుగంట మాట్లాడుతూ లోపలే వుండిపోయాడు

"ఇంతకీ మేనేజరమ్మగారు డైరెక్టరుకు బంధువయి వుంటుందంటావా?" అంటూ సందేహం వెలిబుచ్చాడు జనార్ధనం

"మరే! అది ఏ బాపతు చుట్టరికమో" అంటూ ఒక డాష్ పారేశాడు హరి ఎవరికిష్టం వచ్చినట్లు వారిని పూరించుకోమని.

ఇవన్నీ పని ఆపి మరీ వ్యాఖ్యానిస్తుంటే ప్యూను శ్రీరంగం అటూ ఇటూ తిరిగే నెపంతో వింటూనే వున్నాడు

పావుగంట మేనేజరు శివప్రసాద్‌తో మాట్లాడి బయటకి వచ్చింది ఆమె

సంపంగిపువ్వు రంగు చీర - అదే రంగుజాకెట్ సన్నగా పొడుగుగావున్న ఆమె హ్యాండ్‌బ్యాగ్ కూడా చేతిలో వేసుకుంటా ది సింపుల్‌గా ఎలా వచ్చిందో అలా వెళ్ళిపోయింది

ఆ పూటకి విమర్శలు చాలించి అంతా పనిలో పడిపోయారు

ఆ రోజు మరేం ప్రత్యేకత లేకుండానే గడిచిపోయింది ఎవరి దారిన వారు టైము అయిపోగానే వెళ్ళిపోయారు ఇళ్ళకి

ఆ మర్నాడు, అందరూ ఎప్పటంత

పెందరాదే వచ్చారు ఆ మేనేజరమ్మ ఎలా వుంటుందో నన్న కుతూహలంతో కొందరు-

"మహాతల్లి! ఆవిడ కింద పని చేయాల్సిన గతిపట్టింది నేటి కాలానికి" అనుకుంటూ మరికొందరు

ఏ విధంగా వ్యాఖ్యానిస్తే బాగుంటుందోనని ఆలోచనలతో కొందరు వచ్చారు ఆఫీసుకు.

అయితే అంతా తాము పెందరాదే వచ్చామని జబ్బలు చరుచుకున్నప్పటికి వారికంటే ముందే వచ్చింది మేనేజరమ్మ

మేనేజరు శివప్రసాద్ కూర్చునే కుర్చీలో కూర్చుని వుంది ఆమె.

ఆమెని చూడగానే అందరూ కళ్లు తేలవేశారు.

అందర్నీ చూడగానే అంతవరకూ ఆమె ఎదురుగా కూర్చుని కబుర్లు చెబుతున్న శివప్రసాద్ రపీమని లేచి నిలబడ్డాడు

అతను లేచి స్ప్రింగ్‌డోర్ తెరచుకుని బయటకు వచ్చాడు

ఆమె కూడా బయటకు వచ్చింది

"ఈవిడ మీకీరోజునుంచి మేనేజరు పేరు శ్రీమతి హిరణ్మయీ దేవి" అంటూ పరిచయం చేస్తుంటే అంతా తెల్లముఖాలతో సమస్కారాలు చేశారు

ఆమె- నిన్న తమముందు నించి నడిచిపోయిన హాటోడిగా నిలిచిన ఆమె.

అందరి నమస్కారాలకు ఒకే నమస్కారం పెట్టి తిన్నగా తన గదిలోకి వెళ్ళిపోయిందామె

వుసూరుమంటూ కుర్చీల్లో కూలబడిపోయారు.

ఏం వ్యాఖ్యానించాలన్నా ఆఫీసరమ్మ గారి చూపులు బాణాల్లా గ్లాసువిండోస్ [illegible] కుంటున్నాయి

ఆ పూటకి అందరి నోళ్ళూ విప్పే అవకాశం లేకుండా పోయింది.

ఆ మర్నాడు- అంతా మేనేజరమ్మ గారికంటే ముందే వచ్చారు

"ఇదేమిట్రా హరీ! మన అంచనా తారుమారయింది" అన్నాడు రామారావు

"మీరే' గట్టిగా గాలివీస్తే పడిపోయేలా వుంది-

"అది సరే! మొన్న మనం అన్న మాటలన్నీ విన్నదంటావా?" అని అడిగాడు జనార్దనం అనుమానంగా

"వినివుండక పోవచ్చు" అన్నాడు హరి.

"ఏమో నాకుమటుకూ సందేహంగానే వుంది- ఆ రోజు ఆమె అన్నీ విన్నదనే నా అనుమానం".

ఈ ముసుగులో గుద్దులాట దేనికి?

ప్యూను శ్రీరంగాన్ని పిలిచి అడిగితే సరిపోతుంది అంటూ 'శ్రీరంగం' అంటూ కేకవేశాడు హరి.

అతి వినయ విధేయతలను కనబరుస్తూ వచ్చాడు శ్రీరంగం.

"శ్రీరంగం! మొన్న మేనేజరమ్మగారు ఉదయం ఎన్నింటికి వచ్చిందోయ్" అని అడిగాడు రామారావు.

"ఏరోజండీ?"

"మొన్ననోయ్! పాతమేనేజరుగారి వెనకేరలా?" అంటూ గుర్తు చేశాడు

"ఆ రోజు! అమ్మగారు బయట సోఫాలో చాలాసేపు కూర్చున్నాకనే గదండీ అయ్యగారు వచ్చింది" తాపీగా అన్నాడు శ్రీరంగం.

ఆ మాటకి పచ్చి వెలక్కాయ గొంతులో పడింది హరికి.

"అయితే మనం మాట్లాడుకున్నవన్నీ విన్నదంటావా?"

"ఆ! విన్నాను" ఫెడీమని వెనక నించి వచ్చిన జవాబుకి అదిరిపడి అంతా లేచినిలబడ్డారు.

ఎర్ర పాలియస్టర్ చీరలో గంభీరంగా వచ్చి నిలబడింది హిరణ్మయి దేవి.

అందరికీ ఆమెని చూడగానే వాళ్ళ ళ్లోంచి వణుకు పుట్టుకు వచ్చింది.

అదికాదు—అదికాదు అంటూ ఏదో సర్దబోయారు.

"ఏమి కాదు! మీరంతా చదువుకున్నవారు. పిల్లా జెల్లాతో బతుకుతున్న వాళ్లు. ఆడవాళ్లు ఆఫీసరుగా వచ్చినంత మాత్రాన కంపెనీ దివాలా తీస్తుందా?

ఇప్పటికిప్పుడు మీటింగు పెట్టి ఆడవాళ్ళని గురించి ఉపన్యాసం ఇమ్మమంటే గంటలకి గంటలు ఫుల్‌స్టాప్-కామాలు లేకుండా ఉపన్యాసం దించగలరు


ఆడవాళ్ళ అభివృద్ధిని గురించి, సంస్కరణలని గురించి అనర్గళంగా చెప్పగలరు కాని అదే ఆడది మీ పై అధికారిగా వస్తే మటుకు భరించలేరు. ఆమె క్రింద పనిచేయడం మీ పురుషత్వాని కేదో దెబ్బ కింద భావించుకుంటారు అంతేనా?" సూటిగా ఆమె వేసిన ప్రశ్నకి తడబడ్డాడు రామారావు.

"అబ్బె! అదేం లేదండీ! భారతదేశ ప్రగతంతా ఆడళ్ళ మీదే ఆధారపడి వుంది" అంటూ ఏదో డైలాగులు వదలబోయాడు జనార్దనం.

"ఏ ఒక్కరి మీదా ఆధారపడదు-అందరిమీదా ఆధారపడి వుంటుంది" కరుగ్గా జవాబిచ్చింది హిరణ్మయి

"అంతే లెండి" అన్నాడు మళ్ళీ ఏం అనాలో తోచక.

"మేనేజింగ్ డైరక్టరుగారికి ఏరకం చుట్టమో?" అంటూ భావగర్భితమైన మాట వదిలితే అర్థం చేసుకోలేనంత




అమాయకురాళ్ళెవరూ లేరిక్కడ "
ఈసారి బాంబు హరి నెత్తినే పడింది.

హరి ముఖం మాడిపోయింది.

మీరంతా బంధువులే అయితే నేనూ బంధువురాల్నే అవుతాను. మీరంతా పెద్ద క్వాలిఫికేషన్లతో వచ్చినట్టూ, ఓ ఆడపిల్ల వస్తే చుట్టరికం కలుపుకుంటూ వన్నమాట.

ఇలాంటి సిల్లీ ఆలోచనలు. వెకిలి మాటలు విసిరేవారుండటం ఈ ఆఫీసుకే తలవంపులు. నేనీరోజే రాస్తాను, ఈ స్టాఫ్‌ని మార్చిపారేసి కొత్తవారిని వేయమని - ముఖ్యంగా ఆడపిల్లల్నే ఎంకరేజ్ చేయమని." అంటూ అందరి గుండెల్లోనూ తలోరాయి వేసి విసవిసా తన గదిలోకి వెళ్ళిపోయింది మేనేజరమ్మ హిరణ్మయీదేవి

ఎక్కడో పడుతుందనుకొన్న స్కైలాబ్ వాళ్ళ నెత్తినే పడిపోయినట్టయి అంతా అమ్మగార్ని ప్రసన్నురాలిని చేసుకుని ఉద్యోగం పోస్టింగ్, బదిలీల్లాంటి ప్రమాదాలనించి కాపాడుకోవడం కోసం వరసక్రమంలో లోపలకి బయలుదేరారు.

"ఔరా! ఆఫీసరమ్మా! ఆఫీసరమ్మ వనిపించావు గదమ్మా!" అనుకుంటూ రామారావు.

"గట్టిగా గాలివీస్తే పడిపోయే మనిషి అనుకున్నాం గాని ఇలా అందర్నీ గాలిలో పల్టీలు కొట్టిస్తుందనుకోలేదు". అనుకుంటూ హరి

ఆ వెనకను పక్షీంద్రుడు అన్నట్టు జనార్దనం అంతా ఏడవలేక తలలు వాల్చుకుని స్ప్రింగ్‌డోర్ నెట్టుకుంటూ లోపలికి అడుగుపెట్టారు. ★